Www.telanganasahithi.com

RNI:TELTEL/2015/64477

# తెలంగాణ సాహితి

TELANGANA SAHITHI TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

PUBLISHED FROME : MAHABUBNAGAR

సంపుటి : 09 | సంచిక : 272 | ఆదివారం 28 - 07 - 2024 | ఎడిటర్ : ఎం.మనోహర్ గౌడ్ | పేజీలు: 04 | వెల : 02/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham

విలేకరులు కావలెను

తెలంగాణ సాహితి

తెలుగుదినపత్రిక

Contact : 8247569876




## మీ ధర్నాకు ..
## మా సంఘీభావం ఎందుకు

- బిజెపితో అంటకాగినందుకు ఇవ్వాలా
- మణిపూర్ ఘటనలపై నోరు మెదపనందుకా
- ఎక్స్ వేదికగా ..జగన్ వ్యాఖ్యలపై షర్మిల ఘాటు విమర్శలు

**అమరావతి,జూలై27(ఆర్ఎన్ఎ):** జగన్.. మీ ధర్నాకు సంఘీభావం ఎందుకు ప్రకటించాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు. పార్టీ ఉనికి కోసం దిల్లీలో కపట నాటకం ఆడినందుకా? వ్యక్తిగత హత్యకు రాజకీయ రంగు పులిమినందుకా? 5 ఏళ్లు భాజపాతో అక్రమ సంబంధం పెట్టుకుని విభజన హక్కులు, ప్రత్యేక హోదాను వారికి తాకట్టు పెట్టినందుకా? మణిపుర్ ఘటనపై ఇన్నాళ్లు నోరెత్తని మీకు ఉన్నట్లుండి అక్కడి పరిస్థితులు గుర్తుకురావడం విడ్డూరం అంటూ విమర్శలు ఎక్కుపెట్టారు. విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంలో భాజపాకే మద్దతు ఇచ్చారు కదా? వైఎస్ఆర్ వ్యతిరేకించిన మతతత్వ భాజపాకే జై కొట్టారు కదా? మణిపుర్ ఘటనపై కాంగ్రెస్ దేశవ్యాప్త ఉద్యమం చేస్తుంటే మీ నుంచి సంఘీభావం వచ్చిందా? మీ నిరసనలో నిజం లేదని తెలిసే కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉంది. అందులో జగన్ స్వలాభం తప్ప... రాష్ట్రానికి ప్రయోజనం శూన్యమని తెలిసే కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలపలేదు. సిద్ధం అన్న వాళ్లకు 11 మంది బలం సరిపోలేదా.. ఇప్పుడు కలిసి పోరాడుదాం అంటున్నారని షర్మిల విమర్శించారు. ఏపీ రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి షర్మిల తన సొంత అన్న అని

మిగతాది 2 లో...

# నీతి అయోగ్‌లో ఏపీ సమస్యలపై చర్చ



## బడ్జెట్‌లో ఇచ్చినవన్నీ విభజన హామీలే
## ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

**న్యూఢిల్లీ,జూలై27(ఆర్ఎన్ఎ):** అమరావతి, పోలవరం,వెనుకబడిన జిల్లాల అభివృద్ధి వంటివన్నీవిభజన చట్టంలో ఉన్నాయని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రత్యేక హోదా ఇస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ప్రత్యేక హోదా బదులు క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌కి సహాయం చేస్తామని చెప్పారని గుర్తుచేశారు. విభజన సమయంలో ఆంధ్ర తెలంగాణకు తలసరి ఆదాయం రూ. 30 వేల తేడా ఉందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో విభజన కంటే ఎక్కువ అధ్వాన్నమైన పరిస్థితికి ఏపీ పడిపోయిందని అన్నారు. తలసరి ఆదాయం పడిపోయిందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ సమావేశం శనివారం నాడు జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని ఏపీకి రావాల్సిన నిధులు, కేటాయింపులపై చర్చించారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ ను కలిశారు. వీరి భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడారు. ఇటీవల పోలవరం ప్రాజెక్టుకు సహకరిస్తామని కేంద్ర బ్జడెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన విషయం తెలిసిందే. పోలవరం ప్రాజెక్టుకు పూర్తిగా సహకరిస్తామని కేంద్రం ప్రకటించినందుకు ఇటీవల ఏపీ క్యాబినెట్ కూడా కృతజ్ఞతలు తెలిపింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పూర్తిస్థాయి ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను.. చంద్రబాబు కోరారు. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశం ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఉన్నవే ఇచ్చారని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం, అమరావతి నాశనం అయిపోయింది. ఇండస్ట్రీలు



## పదేళ్లలో బిఆర్ఎస్ ఒక్క హామీని నెరవేర్చలే

**హైదరాబాద్,జూలై27(ఆర్ఎన్ఎ):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాబోయే 20 ఏళ్లు కాంగ్రెస్అధికారంలో ఉంటుందన్నారు. దేశం గర్వించేలా గురుకులాలను ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్లు ఎస్సీ, ఎస్టీ నిధులు పక్కదారి పట్టించారన్నారు. ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. త్వరలో స్పష్టమైన విద్యుత్ పాలసీని అమలు చేస్తామన్నారు. 2035 వరకు విద్యుత్ పాలసీని సిద్ధం చేశామని ఉపముఖ్యమంత్రి అన్నారు. వ్యవసాయానికి రూ. 72 కోట్లు కేటాయిస్తే.. దానిని బిఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. ఇక ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి రూ. 17 వేల 56 కోట్లు కేటాయించామన్నారు. హైదరబాద్ అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయిలు కేటాయిస్తే.. దానిని కూడా నేతలు విమర్శిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి అసెంబ్లీలో మాట్లాడుతూ అన్నారు. ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుందన్నారు. 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామన్నారు. గ్యారంటీలను అమలు చేసేందుకు మంత్రులందరూ కష్టపడి చేస్తున్నారని

## ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండి

- వెంకటగిరిలో పోకిరీల ఆట కట్టించండి
- ఫిర్యాదులపై స్పందించి..పోలీసులకు హుకూం
- ఆర్జీల స్వీకరణలో తక్షణ పరిష్కారికి పవన్ ఆదేశాల

**అమరావతి,జూలై27(ఆర్ఎన్ఎ):** ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. బాధ్యతలు స్వీకరించిన దగ్గరి నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్నారు. తనకు వచ్చిన దరఖాస్తులను వెను వెంటనే పరిశీలించి పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. 'జనవాణి - జనసేన - భరోసా' పేరిట పవన్ కళ్యాణ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండి అని పోలీసులు ఆదేశించారు. తిరుపతిలో జులాయిల ఆట కట్టించండని అన్నారు. ఫిర్యాదులపై స్పందించి.. పోలీసులకు హుకూం జారీ చేశారు. ఆర్జీల స్వీకరణలో తక్షణ పరిష్కారికి పవన్ ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖలకు పంపి, పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారు. అర్జీల స్వీకరణలో భాగంగా శనివారం నాడు జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. దీంతో దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. సమస్యలు త్వరగా పరిష్కారం అవుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు.

జనసేన



## మరోమారు పెరిగిన గోదావరి వరద


- భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక
- ధవళేశ్రం వద్ద ఉధృతంగా గోదావరి పరవళ్లు



**భద్రాచలం,జూలై27(ఆర్ఎన్ఎ):** ఎగువన కురుస్తోన్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరికి వరద ఉధృతి పెరుగుతోంది. గత కొద్ది రోజులుగా తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరగడంతో నదీ పరీవాహక ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శనివారం మధ్యాహ్నానికి నీటిమట్టం 52.20 అడుగులకు చేరగా.. రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగించారు. తాజాగా, నీటి మట్టం 53 అడుగులకు పెరగడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద ఉధృతితో భద్రాచలం పరిసర ప్రాంతాలకు రవాణా స్తంభించింది. దుమ్ముగూడెం వెళ్లే రహదారిలో ప్రధాన రహదారులు నీట మునిగి రాకపోకలు బంద్ అయ్యాయి. స్థానిక ఏఎంసీ కాలనీ చుట్టుపక్కల బ్యాక్ వాటర్ చేరుకోవడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. కాగా, వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరిలో వరద ప్రవాహం పెరుగుతుండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని.. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ.. లోతట్టు గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని సూచించారు. అటు, దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద గోదారి నీటిమట్టం 25 అడుగులు దాటింది. సున్నంబట్టి రోడ్డుపైకి గోదావరి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు, ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరికి నీటిమట్టం పెరిగింది. ఈ క్రమంలో

## ప్రభుత్వాన్ని పడగొడతామంటే ఊరుకుంటామా?

### తొడగొట్టి హెచ్చరించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**హైదరాబాద్,జూలై27(ఆర్ఎన్ఎ):** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చ సందర్భంగా అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి 'తొడగొట్టాడు. ఈ ఘటనతో అసెంబ్లీ అంతా ఒక్కసారిగా సైలెంట్ అయిపోయింది.. అసలేం జరుగుతోంది..? ఎందుకింత రచ్చ..? ఎమ్మెల్యే ఎందుకు ఇంత సడన్‌గా

## నేడే లాల్ దర్జా మహంకాళి బోనాలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- విస్తృతంగా బందోబస్తు ఏర్పాట్లు
- పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రులు
- బోనాల సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

**హైదరాబాద్,జూలై27(ఆర్ఎన్ఎ):** భాగ్యనరంలోని పాతబస్తీ సింహవాహిని మహంకాళి బోనాల మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. జాతర సందర్భంగా లాల్ దర్వాజ ముస్తాబు అయ్యింది. పాత బస్తీలోని సింహవాహిని ఆలయంతో పాటు మరో 330 ఆలయాలను శోభాయమానంగా అలంకరించారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారికి జల్లెకడువ నిర్వహించనున్నారు. తెల్లవారు జామున 4 గంటలకు బలిహరణ, ఉదయం 5.30 గంటలకు దేవి మహాభిషేకం అనంతరం యాత్రికులను దర్శనానికి అనుమతిస్తారు.
బోనాలను పురస్కరించుకుని లాల్ దర్వాజ సింహవాహిని

మిగతాది 2 లో...

## కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ -2లో ఎత్తిపోతలు

### శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు

**పెద్దపల్లి,జూలై27(ఆర్ఎన్ఎ):** కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ -2లో ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పరిధిలోని నంది మేడారం పంప్‌హౌస్‌లో అధికారులు మోటార్లు ఆన్ చేశారు. నంది మేడారంలో 4, 6వ మోటార్లను ఆన్ చేసినట్లు అధికారులు తెలిపారు. మరో 3 పంపులు ఆన్ చేసే అవకాశం ఉంది. గాయత్రి పంప్ హౌస్‌కు 6,240 క్యూసెక్కుల నీరు ఎత్తిపోస్తున్నారు. గాయత్రి పంప్‌హౌస్ నుంచి మిడ్

# మీ ధర్నాకు ..
# మా సంఘీభావం ఎందుకు

చూడకకుండా జగన్‌పై విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఏపీసీసీ చీఫ్ హోదా చేపట్టాక.. తన మాటలకు మరింత పదును పెట్టారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలపై సొంత అన్నపైనే షర్మిల ఎదురుదాడికి దిగారు. తాజాగా మరోసారి జగన్‌ను టా÷–గ్గ్‌÷ట్ చేస్తూ షర్మిల మాటల తూటాలు పేలారు. ఏపీలో శాంతిభద్రతలు అదుపుతప్పాయంటూ ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జగన్ ఆందోళన చేసిన విషయం తెలిసిందే. ఈ ధర్నాకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమితో పాటు విపక్ష ఇండియా కూటమి కూడా జగన్ ఆహ్వానం పంపారు. అయితే ఎన్డీయేలో ఉన్న టీడీపీకి వ్యతిరేకంగా మిత్రపక్షాలు మాట్లాడలేరు కాబట్టి వారంతా ధర్నాకు దూరంగా ఉన్నారు. అయితే ఇండియా కూటమిలోని కీలక పార్టీల నుంచి పలువురు నేతలు జగన్ ధర్నాకు వచ్చి మద్దతు తెలిపారు. కానీ.. కాంగ్రెస్ మాత్రం దూరంగా ఉండిపోయింది. దీనిపై ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ధర్నాకు ఎందుకు మద్దతు ప్రకటించలేదని జగన్ ప్రశ్నించారు. దీనిపై తాజాగా షర్మిల్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలంటున్న జగన్ గారు... మీ ధర్నాకు సంఘీభావం ఎందుకు ప్రకటించాలని అంటూ తిరిగిప్రశ్నించారు.

## ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండి



తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ, 6వ వార్డు, ఫస్ట్ లేన్ నుంచి మహిళలు, వృద్ధులు తెలిపిన సమస్య పవన్ కళ్యాణ్‌ని కదిలించింది. ముఠాలుగా ఏర్పడిన కొందరు యువకులు బైక్‌లపై ప్రమాదకరంగా, వేగంగా వీధుల్లో సంచరిస్తూ విద్యార్థినులు, యువతులు, మహిళలను వేధిస్తున్నారని వృద్ధులను భయపెడుతున్నారని లేఖ రాశారు. అదే విధంగా యువతుల ఫొటోలు తీసి ఇంటర్నెట్‌లో పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, మద్యం తాగి ఇళ్ల ముందు భారీ శబ్దాలు చేస్తూ పాటలు పెట్టడం, ఇళ్లపై రాళ్లు వేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పవన్ కళ్యాణ్ ఎదుట బాధితురాలు వాపోయారు. సదరు యువకుల వివరాలు, బైక్స్‌పై వేగంగా సంచరిస్తున్న ఫొటోలను, వాహనాల నంబర్లను సైతం తమ ఫిర్యాదుకు జత చేశారు. ఆ యువకులను పట్టుకొని హెచ్చరిస్తే ప్రధాన రహదారికి వస్తే దాడి చేస్తామని బెదిరించారని బాధితులు పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. యువకులు ఒక మహిళా ఎస్ఐను సైతం వేధించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించి తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో మాట్లాడారు. వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ నుంచి వచ్చిన సమస్యను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఆడ పిల్లలు, మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారిస్తామని తగు చర్యలు తీసుకొంటామని తిరుపతి ఎస్పీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు తెలిపారు.

కార్యాలయంలో ఈరోజు కొన్ని దరఖాస్తులను పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. అయితే వెంకటగిరిలో మహిళలు, వృద్ధులను వేధిస్తున్నారంటూ ఓ మహిళ పంపిన అర్జీ పవన్‌ను కదిలించింది. వెంటనే ఆయన స్పందించి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పవన్ కళ్యాణ్– తన కార్యాలయానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలిస్తున్నారు. ఉదయం నుంచి డిప్యూటీ సీఎం తన కార్యాలయ సిబ్బందితో కలసి ప్రతి అర్జీని చదువుతున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణం, అటవీ శాఖలపై వచ్చిన దరఖాస్తులతో పాటు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలు, ఎదురవుతున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖల అధికారులకు పంపించడంతో పాటు, సమస్య తీవ్రతను బట్టి అధికారులతో పవన్ మాట్లాడుతున్నారు.

## ప్రభుత్వాన్ని పడగొడతామంటే ఊరుకుంటామా?

ఊగిపోయి మరీ తొడగొడుతున్నారు..? అంటూ సభ్యులంతా ఆయన వైపే చూడసాగారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పట్నుంచీ.. 'ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదు.. ఏ క్షణమైనా పడిపోతుంది..' అంటూ అటు బీజేపీ.. ఇటు బీఆర్ఎస్ నేతల నుంచి పెద్ద ఎత్తున చాలెంజ్‌లు వస్తూనే ఉన్నాయి. ఆఖరికి అసెంబ్లీ సమావేశాలకు ముందు కూడా ఇవే మాటలు వచ్చాయ్. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి చిర్రెత్తుకొచ్చింది. అరే.. బై ప్రతిసారి ఈ పడగొడతాం.. పడగొట్టుడు ఏంది అంటూ అసెంబ్లీలోనే ఆగ్రహంతో ఊగిపోయారు. 'ఎవరైనా సరే ప్రభుత్వాన్ని పడగొడతాం అంటే ఊరుకొనేది ప్రసక్తేలేదు. ప్రభుత్వానికి సహకారం ఇవ్వండి అంతే తప్ప.. ఊరికే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతాం.. పడ గొడతాం అంటే మేము తొడగొడతాం' అని రామ్మోహన్ రెడ్డి గట్టిగానే మాట్లాడేశారు. మాటలే కాదు చేతల్లోనే తొడగొట్టి పరిగి ఎమ్మెల్యే మరీ చూపించారు . ఎమ్మెల్యే తొడగొట్టుడుతో ఒక్కసారిగా అసెంబ్లీ మొత్తం సైలెంట్ అయిపోయింది. రెండు నిమిషాల తర్వాత తేరుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బల్లలు చరిచారు. అయితే ఇలా చేయడం అనేది ప్రతిపక్షాలకు ఒక మేసేజ్.. రెండోసారి ఇలా అనకుండా ఉండటానికే అని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అయితే.. ప్రజా సమస్యలపై గళం వినిపించి పరిష్కరించాల్సిన అసెంబ్లీలో తొడగొట్టడమేంటి..? అని ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. అయినా పరిగి ఎమ్మెల్యేకు వివాదాలు కొత్తేమీ కాదని.. పరిపాటిగా వస్తున్నాయని విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి. ఇదే అసెంబ్లీలోనే చేవెళ్ల చెల్లమ్మ సబితా ఇంద్రారెడ్డిపైనా రామ్మోహన్ రెడ్డి జోక్స్ వేయడంతో అసెంబ్లీ మొత్తం నవ్వుకున్నా.. బయట మాత్రం విమర్శలు గట్టిగానే వస్తున్నాయి. కొన్నేళ్ల కిందట ప్రభుత్వ ఉద్యోగిపై బూతుపురాణంతో పెద్ద ఎమ్మెల్యే వ్యవహారం హాట్ టాపిక్కే అయ్యింది.

## కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ –2లో ఎత్తిపోతలు



మానేరుకు జలాలు తరలిస్తున్నారు. ఎగువన భారీ వర్షాలు కురవడంతో పాటు ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు పడుతుండడంతో వాగులు, వంకలు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. కడెం ప్రాజెక్టు, పరివాహక ప్రాంతాల నుంచి భారీగా వరద వస్తోంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 20.17 టిఎంసిలుండగా ప్రస్తుతం నీటి నిల్వ 16.91 టిఎంసిలుగా ఉంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్‌ఎ÷–లో 14,349 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 331 క్యూసెక్కులు ఉంది.సంగారెడ్డి జిల్లాలో సింగూరు ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం ప్రవహిస్తోంది. సింగూరు ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29.91 టిఎంసిలు ఉండగా నీటి సామర్థ్యం 14.06 టిఎంసిలుగా ఉంది. సింగూరు ప్రాజెక్టు ఇన్‌ఎ÷–లో 1595, ఔట్‌ఎ÷–లో 391 క్యూసెక్కులుగా ఉంది.

# మరోమారు పెరిగిన గోదావరి వరద

గోదావరికి నీటిమట్టం పెరిగింది. ఈ క్రమంలో వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్లే మార్గంలో భోదాపురం, కుక్కతోగు, బల్లకట్టు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రహదారిపైకి నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు, తెలంగాణ నయాగరాగా పేరుగాంచిన బొగత జలపాతానికి సైతం వరద పోటెత్తింది. వెంకటాపురం మండలంలో పాలెంవాగు జలాశయం నాలుగు గేట్లు ఎత్తేసి నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తోన్న వేళ చేపల వేటకు ఎవరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఎగువ ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో వరద నీరు రాజమహేంద్రవరం వైపుగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 13.75 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సముద్రంలోకి 12.72 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అటు, కోనసీమలోని గౌతమి, వశిష్ట, వైనతేయ నదీ పాయలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. లంక గ్రామాల్లో వరద నీరు చుట్టుముట్టడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ధవళేశ్వరం నుంచి వరద నీరు సముద్రంలోకి వదులుతుండడంతో యానాంలో ప్రవహించే గౌతమి గోదావరి బాలయోగి వారధి వద్ద వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. రాజీవ్ బీచ్ పరీవాహక ప్రాంతంలో మత్స్యకారులు అప్రమత్తమయ్యారు. వారి మెకనైజ్డ్ బోట్లు, నావలు, వలలు కొట్టుకుపోకుండా జాగ్రత్తలు చేపట్టారు.

## నేడే లాల్ దర్వాజ మహంకాళి బోనాలు

ఆలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాలబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. మరోవైపు కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జీమండి నల్ల పోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఇంకా చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్టీఆర్ నగర్ సరూర్ నగర్ ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. లాల్‌దర్వాజ బోనాలకు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 100 ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచినట్లు గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పాతబస్తీ లాల్ దర్వాజ బోనాలు సందర్భంగా 2,500 మంది పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పాత బస్తీలోని ఫలక్‌నుమా, చార్మినార్, బహదూర్‌పురా, మీర్‌చౌక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈనెల 28, 29 తేదీల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఆదివారం బోనాల ఊరేగింపు, సోమవారం ఘటాల ఊరేగింపు పాతబస్తీలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆది, సోమవారాల్లో రాత్రి 11 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు అదనపు సీపీ వెల్లడించారు. అక్కన్న మాదన్న దేవాలయం నుండి నయాపూల్ వరకు ఏనుగుపై ఈ భారీ ర్యాలీ తెల్లవారుజాము నుండి రాత్రి వరకు కొనసాగుతుంది. కాగా.. లాల్ దర్వాజ దేవాలయం, ఎంజీబీఎస్, రెత్గి÷ల్, జేబీఎస్ వద్ద హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశారు. సమాచారం కోసం 9959226154, 9959 226160 నంబర్లలో సంప్రదించవచ్చని వెల్లడించారు. హిమ్మత్‌పురా నుంచి షంషీర్‌గంజ్ వైపు వెళ్లే వాహనాలను గౌలిపురా, సుధా టాకీస్ మీదుగా మళ్లిస్తారు. చాంద్రాయణగుట్ట, ఉప్పుగూడ నుంచి నగరంలోకి వచ్చే వాహనాలను గౌలిపుర, నాగుల్చింత మీదుగా మళ్లిస్తారు. మహబూబ్ నగర్ ఎక్స్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలను జహనుమా, గోశాల, తాడ్‌బాన్, ఖిలావత్ మీదుగా మళ్లిస్తారు.

ఇంజిన్ బౌలి నుండి షంషీర్‌గంజ్ వైపు వచ్చే వాహనాలను మళ్లించడం జరుగుతుంది. చార్మినార్ నుంచి వచ్చే వాహనాలను హరిబౌలి వద్ద మళ్లిస్తారు. చాదర్‌ఘాట్ నుంచి వచ్చే వాహనాలను పురానా హవేలీ రోడ్డు, శివాజీ బ్రిడ్జి వద్ద మళ్లిస్తారు. మొగల్‌పురా, మీర్‌చౌక్ నుంచి వచ్చే వాహనాలను మీర్ కా డియారా వైపు మళ్లించనున్నారు.

## పదేళ్లలో బిఆర్ఎస్ ఒక్క హామిని నెరవేర్చలే

మంత్రులందరూ కష్టపడి చేస్తున్నారని అసెంబ్లీలో తెలిపారు. తెలంగాణలో మొదటిసారిగా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి రూపకల్పన చేశామన్నారు. రైతు భరోసాను అమలు చేసేందుకు విధి విధాలపై చర్చిస్తున్నామన్నారు. ప్రజాధనం వృథా కాకూడదనే.. రైతుల నుంచి సలహాలు తీసుకుంటున్నామన్నారు. గతంలో అనర్హులకు వేల కోట్లు రైతు బంధు ఇచ్చారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క హామీ కూడా నెరవేర్చలేదంటే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే 65 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఉచిత బస్సు, గ్యాస్ సిలెండర్లు ఇస్తున్నామన్నారు. మార్చి 1 నుంచే ఉచిత విద్యుత్ పథకాన్ని అమలుచేస్తున్నామన్నారు. రైతు భరోసాపై విపక్షాలు అడ్డగోలుగా విమర్శిస్తున్నాయని భట్టి అన్నారు. బడ్జెట్ లో అంకెలగారడీ ఏమీ లేదన్నారు, రైతు రుణమాఫీ గురించి కొందరు ఎగతాళి చేశారు... ఈ ఏడాది నుంచే రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్నారు. మా గ్యారంటీల సంగతి సరే.. పదేళ్లలో బిఆర్ఎస్ ఏంచేసిందో చెప్పాలన్నారు. మంజీరా నీళ్లు హైదరాబాద్‌కు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయన్నారు,. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి పదేళ్లు అయినట్లుగా విపక్ష నేతలు విష ప్రచారం చేస్తున్నారని భట్టి అన్నారు.

## నీతి ఆయోగ్‌లోఏపి సమస్యలపై చర్చ

పారిపోయాయి. ప్రజలు ఎన్డీఏపై నమ్మకం పెట్టుకుని ఓటు వేశారు. రాష్ట్ర విభజన వల్ల అన్యాయం జరిగింది కాబట్టి ఏపీ పునర్నిర్మాణం కోసం సహాయం అడుగుతున్నాం. రాష్ట్రానికి నష్టం జరగడానికి కాంగ్రెస్ పార్టీ కారణం. జగన్ ఐదేళ్ల పాలన చూసి ప్రజలు ఎన్డీఏకి చారిత్రాత్మక విజయాన్ని ఇచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యత మాకు ఇచ్చారు. రాష్ట్రానికి రావాల్సిన పాత బకాయిలే అడుగుతున్నాం. కొత్తగా ఇచ్చింది ఏమీ లేదు. కావాలని రాజకీయం చేయడం కరెక్ట్ కాదు. స్వచ్ఛ భారత్, జల జీవన మిషన్‌లో గడిచిన ఐదేళ్లలో రాష్ట్రం వెనుకబడి ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులు దారి మళ్లించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలకు సమాధానం చెప్పాలి. విభజన చట్టం ప్రకారం ఏపీకి రావాల్సిన వవే వచ్చాయి. రాష్ట్రానికి ప్రత్యేకంగా ఏదో ఇచ్చారన్నట్టు కొందరు రాజకీయం చేస్తున్నారు. చట్టం రూపకల్పన చేసింది కాంగ్రెస్ పార్టీయే. విభజన కంటే గడిచిన ఐదేళ్లలో రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగింది. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ పథకాల్లో గత ఐదేళ్లలో రాష్ట్రం చాలా రాష్ట్రాల కంటే వెనుకబడింది. ఏ మంత్రిత్వ శాఖ దగ్గరకు వెళ్లిన రాష్ట్రం వెనుకబడిన గణాంకాలే చూపిస్తున్నారు. పోలవరం, అమరావతి విషయంలో కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపాను. పోలవరం ప్రాజెక్టులో కొత్త డయాఫ్రం వాల్ నిర్మించడానికి ప్రతిపాదనలను కేంద్రం ముందు ఉంచాము. ఏపీ క్యాబినెట్ చేసిన తీర్మానాన్ని అందజేశాను. పోలవరం ప్రాజెక్టు మొదటి దశకు అవసరమైన రూ. 12,500 కోట్ల ప్రతిపాదనలను కేంద్ర మంత్రివర్గం వెంటనే ఆమోదించేలా చూడాలని కోరాను' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు

## మేడిగడ్డపై దుష్ప్రచారం తగదు

### మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,జూలై27(ఆర్ఎన్ఎ): వ్యవసాయంపై ఒక్క మంత్రికి కూడా అవగాహన లేదని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఆంధ్రా బాసుల మోచేతి నీళ్లు తాగిన వీళ్లకు తెలంగాణ గురించి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కృష్ణా, గోదావరి నదులు ఆంధ్రా కోసమే పుట్టినట్లు గతంలో పాలకులు వ్యవహరించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నీళ్లు ఎలా లిఫ్ట్ చేయాలో తెలిసే కేసీఆర్ కన్నెపల్లి వద్ద పంప్ హౌస్ నిర్మించారన్నారు. మేడిగడ్డకు ఏదో జరిగిందని ప్రభుత్వం చెబుతున్నది. ఇప్పుడు మేడిగడ్డ వద్ద 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, సింగూరు ప్రాజెక్టులు నీళ్లు లేక ఎండిపోతున్నాయని చెప్పారు. కోదాడ, సూర్యాపేట నియోజకవర్గాల్లో రైతులు నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారని వెల్లడించారు. ఎన్‌డీఎస్ఏ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు చెబుతున్నదని విమర్శించారు. ప్రభుత్వానికి నీళ్లు ఇచ్చే ఉద్దేశం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరంపై నాటకాలు ఆడుతున్నాయన్నారు. ఎన్‌డీఎస్ఏ హైదరాబాద్ రాకుండా ఢిల్లీ నుంచే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లు రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు.

## అవినీతికి పరాకాష్టగా కెసిఆర్ పాలన

- పదేళ్లలతో దోపిడీ చేయని రంగం లేదు
- గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరల్లో స్కాం
- గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి
- అబద్దాలతో సభను ఇంకా తప్పుదోవ పట్టించలేరు
- అసెంబ్లీతో ఘాటుగా సమాధానం ఇచ్చిన సిఎం రేవంత్

హైదరాబాద్,జూలై27(ఆర్ఎన్ఎ): అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చి సందర్భంగా హరీష్ రావు వ్యాఖ్యలకు సిఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గత బిఆర్ఎస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లలో బీఆర్ఎస్ అన్ని రంగాల్లో అవినీతి చేసిందని అసెంబ్లీలో మండిపడ్డారు. గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, ఆఖరుకు ఆడ బిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనే స్కాం చేశారని విమర్శించారు. ఇంత జరిగినా సభలో మాజీ మంత్రి హరీశ్... ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇలా తప్పుడు లెక్కలు చెప్తేనే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండుసున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లాలో భూములను కొల్లగొట్టి..చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి..సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.

భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్‌రావు అమ్మకాల లెక్కలు చెప్పట్లేదు. భారాస హయాంలో రూ.లక్షల కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారు. పదేళ్లలో పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కేసీఆర్ పాలనలో రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకున్నారు. బతుకమ్మ చీరలు అని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్క తీసుకువచ్చి పంపిణీ చేశారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్ నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిండు సభలో అబద్దాలు మాట్లాడితే సహించమోన్నారు. మోటార్లకు మీటర్లు పెడుతామని 2017లో అప్పటి ప్రభుత్వం ఒప్పుకుంది నిజం కాదా..అని ప్రశ్నించారు. ఆధారాలతో సహా డాక్యుమెంట్లను హరీశ్ కు ఇస్తున్నామని చెప్పారు. అబద్దాలను రికార్డ్‌ల నుంచి తొలగించకుంటే కొత్త సభ్యులు నిజమనుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని మండి పడ్డారు. సభలో సభ్యులు తప్పు మాట్లాడితే సరిదిద్దాల్సిన బాధ్యత సభానాయకుడిగా తనపై ఉందన్నారు రేవంత్.. ప్రతిపక్షానికి తగిన సమయం ఇచ్చామన్నారు. మంత్రి కోమటిరెడ్డి అన్నట్లు హాఫ్ నాలెడ్జ్ ..కెసిఆర్‌ది ఫుల్ నాలెడ్జ్ అంటూ చేయిచూపుతూ ఎద్దేవా చేశారు. హరీష్ రావు సభను సభ్యులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మోటార్లకు మీటర్ల విషయంలో వాళ్లేదో కేంద్రంతో నిలబడి కొట్లాడినట్లు మాట్లాడుతున్నరు. ఇది అబద్ధం... వారి తప్పులను కప్పి పుచ్చుకోవడానికి సభలో బుకాయించడం సరికాదు. ఈ విషయంలో రికార్డులను సవరించాల్సిన అవసరం ఉంది. మీటర్ల విషయంలో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను సభ ముందు ప్రవేశపెడుతున్నా. ఆరు నెలల్లో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద మీటర్లు బిగిస్తామని 4 జనవరి 2017న ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంపై అధికారులు అజయ్ మిశ్రా, రఘుమా రెడ్డి, ఏ.గోపాల్ రావు సంతకం పెట్టారు. మోదీ ప్రభుత్వంతో ఆనాడు ఆరు నెలల్లోగా డిస్టిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్‌కు మీటర్లు బిగిస్తామని కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. సభలో నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్న హరీష్ రావు.. వారి హయాంలో జరిగిన ఒప్పందాలను చదువుకుని మాట్లాడాలని సూచించారు. అబద్దాలతో హరీష్ రావు ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారన్నారు. ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే వారు నమ్మడానికి సిద్ధంగా లేరని చెప్పారు. 'ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మారలేదు.. అదే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. లక్షల కోట్ల విలువైన ఔటర్ రింగ్ రోడ్డును రూ. 7వేల కోట్లకే తెగనమ్మారు. గొర్రెల స్కీం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నారు. గొప్ప పథకం అని చెప్పిన బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారు. ఆడబిడ్డల సెంటిమెంట్ నూ దోపిడీకి ఉపయోగించు కున్నారు. కురుమ, యాదవుల సోదరులను అమాయకులను చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారు. కాళేశ్వరం ఖర్చు విషయంలోనూ గతంలో ఒకటి చెప్పి...ఇప్పుడు రూ.94వేల కోట్లు అని చెబుతున్నారు. ఆని ఫైర్ అయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని భూములు అమ్మిందో లెక్కలు తీద్దామా అని సవాల్ చేశారు. 'మీరు ఎన్ని వేల కోట్ల విలువైన భూములు అమ్మారో లెక్క తీద్దాం. అప్పుల లెక్కలు చెబుతున్నారు... కానీ అమ్ముకున్న లెక్కలు చెప్పడంలేదు. పదేళ్లయినా పాలమూరుకు చేసిందేం లేదు. 20లక్షల కోట్లకు పైగా ఖర్చుపెట్టినా పాలమూరు ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం వీళ్లు కాదా? రంగారెడ్డి జిల్లాను ఎడారిగా మార్చారు. గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నా... రంగారెడ్డి జిల్లాపై నిర్లక్ష్యం వహించారు. రంగారెడ్డి జిల్లా ఆస్తులు అమ్ముకున్నారు కానీ జిల్లాకు సాగు నీరు ఇవ్వలేదు. ప్రజలు బీఆరెస్ కు గుండుసున్నా ఇచ్చినా బుద్ధి మారకుండా ఇలా మాట్లాడటం సరైంది కాదు. అని రేవంత్ సూచించారు. బీఆర్ఎస్ నిజాయితీ పాలన అందించి ఉంటే... బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్స్, గొర్రెల పంపిణీ పై విచారణకు సిద్ధంగా ఉన్నారో లేదో చెప్పాలని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఇకపోతే తెలంగాణలో లా అండ్ ఆర్డర్ దెబ్బతిందని హరీశ్ రావు అన్నారు. 8 నెలల్లో లక్షకు పైగా కేసులు నమోదయ్యాయని చెప్పారు. నిరుద్యోగ భృతికి బడ్జెట్ లో కేటాయింపులు లేవన్నారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలో మర్డర్లు, రేప్ లు జరిగాయని..లా అండ్ ఆర్డర్ ను కాపాడాలని కోరారు హరీశ్ రావు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్బాబు లేచి ఘాటుగా స్పందంచారు. పట్టపగలు పెద్దపల్లి జిల్లాలో లాయర్ దంపతులను చంపితే దిక్కు లేదని , మీరా శాంతిభద్రతల గురించి మాట్లాడేదని అన్నారు

Www.telanganasahithi.com
RNI:TELTEL/2015/64477
# తెలంగాణ సాహితి
TELANGANA SAHITHI TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
PUBLISHED FROME : MAHABUBNAGAR
ఆదివారం 28-07-2024
http://www.telanganasahithi.com



## వైభవంగా నరసింహ స్వామికి పూజాభిషేకాలు



బద్వేలు తెలంగాణ సాహితి ప్రతినిధి జులై 27 : మున్సిపాలిటీ పరిధిలోని వల్లేరవారిపల్లెకు సమీపాన వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామికి శనివారం ప్రత్యేక పూజభిషేకాలను నిర్వహించారు. గ్రామస్తులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. హాజరైన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రతి వారం నిర్వహించే ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల నుంచి అధిక శాతం భక్తులు హాజరవుతారు. పలు రకాల పూలమాలలతో స్వామికి వైభవంగా అలంకరణ చేశారు. అలంకరణలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని కన్నుల పండుగ భక్తులు దర్శించుకున్నారు. బద్వేలు కు చెందిన నరేష్ ధర్మపత్ని సావిత్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో పాటు స్థానికులు పాల్గొన్నారు

## శిలాఫలకాలు ధ్వంసంపై చట్ట పరంగా చర్యలను తీసుకోవాలి...



పెద్ద తిప్ప సముద్రం తెలంగాణ సాహితి జూలై 27: రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని అదేవిధంగా పెద్ద తిప్ప సముద్రం మండలంలో వైసిపి శిలాఫలకాలను శిలాఫలకాలను ధ్వంసం చేస్తున్నారని వైఎస్ఆర్సిపి నాయకులు కలిసి పిటియం పోలీసులకు ములకలచెరువు సీఐ లకు శనివారం వినతిపత్రాన్ని సమర్పించినట్లు వారు తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులు సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే తమపై దాడులకు పాల్పడడం శిలాఫలకాలను ధ్వంసం చేయడం ఇలాంటి దౌర్జన్య కార్యక్రమాలు మానుకోవాలని వారన్నారు. పిటియం మండల కేంద్రం తోపాటు పులికల్లు.కాట్నగల్లు.పోతుపేట. అమూల్ దార్లపల్లి.గుంటపల్లి తదితర గ్రామాల్లో వైఎస్ఆర్సిపి జెండా దిమ్మలను అలాగే సచివాలయాలు. సీసీ రోడ్లు ప్రారంభోత్సవ శిలాఫలకాలను శుక్రవారం అర్ధరాత్రిలో ధ్వంసం చేశారని వెంటనే వారిని గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి. మహమ్మద్. జిల్లా ఎస్సీ నాయకులు కె.వి రమణ. స్థానిక ఎంపిటిసి కార్యం చంద్ర. బూర్లపల్లి సర్పంచ్ బూచ్చి గారి సుబ్బిరెడ్డి. పులికల్లు సర్పంచ్ పూల గిరీష్. వైసీపీ నాయకులు మధు. విశ్వనాథరెడ్డి. సాదిక్ భాషా.శివారెడ్డి. మహబూబ్ బాషా. ఫుజల్. హెచ్ బాబు. డి. వెంకటరమణ నారాయణరెడ్డి. మేకల చంద్ర.దండు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కళావేదిక కో- కన్వీనర్ రామకృష్ణారెడ్డి



పోరుమామిళ్ల, తెలంగాణ సాహితిజులై 27: ఎస్టీయు రాష్ట్ర కళావేదిక కో- కన్వీనర్ గా ముత్తుముల రామకృష్ణారెడ్డి ఎంపిక కావడం పట్ల పోరుమామిళ్ల మండల ఎస్టీయు శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుల్లయ్య, జయరామి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ...నామీద నమ్మకంతో రాష్ట్ర కళావేదిక కో- కన్వీనర్ గా ఎంపిక చేసిన ఎస్టియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాయి శ్రీనివాస్ , రఘునాథ రెడ్డికి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష, సంగమేశ్వర రెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేస్తూ సంఘ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల సాధనకు శక్తి మేర కృషి చేస్తానని అన్నారు. విద్యా శాఖ మంత్రి ఇచ్చిన హామి మేరకు జీఓ నెం . 117 రద్దుచేసి ప్రాథమిక పాఠశాలలను కాపాడాలని, వెంటనే మధ్యంతర బృతి 30 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## లేఔట్లకు, ప్లాట్లకు నోటీసులు జారీ:పంచాయితీ కార్యదర్శి



పోరుమామిళ్ల, తెలంగాణ సాహితి జులై 27: పోరుమామిళ్ల పంచాయతీ పరిధిలో అనుమతులు లేని లేఅవుట్ లకు, ఫ్లాట్లకు మేజర్ పంచాయతీ కార్యదర్శి గంప వెంకటసుబ్బయ్య నోటీసులు జారీ చేయడం జరిగింది. 20 లేఔట్లకు,11 ప్లాట్లకు నోటీసులు జారీ చేసినట్లు చెప్పడం జరిగింది. రెండు, మూడు రోజుల్లో మిగిలిన అన్నింటికీ నోటీసులు అందచేస్తామని పంచాయితీ కార్యదర్శి అన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

తెలంగాణ సాహితి సంబేపల్లి జులై 27: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం శిక్షాసప్తాహ వారోత్సవాలలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ పర్యావరణం పై అవగాహనతో జీవించడానికి ఏర్పడ్డ మిషన్ లైఫ్ కోసం పాఠశాలలో నీరు, వ్యర్థాల నిర్వహణ,శక్తి ,భూమి, గాలి,ఆహారం వంటి ఆరు రకాల ఎకో క్లబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. “ అమ్మ పేరుతో ఒక మొక్క” అనే నినాదంతో తమ తల్లులతో కలిసి విద్యార్థులు మొక్కలు నాటారన్నారు. స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న మొక్కలను, వృక్షాలను, తీగ జాతులను విద్యార్థులతో లెక్కింపజేసి వాటిని వచ్చే సంవత్సరానికి రెండింతలు చేస్తామంటూ వారితో ప్రతిజ్ఞ చేయించారు. భూమండలంపై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అందువలన విద్యార్థులతో మొక్కల చుట్టూ శుభ్రం చేపించి, పాదులు తీసి నీటిని పోయించడం జరిగిందన్నారు. మైదానంలో ఉన్న చెట్లకు వాడుక భాషలో ఉన్న పేరుతో పాటు వాటి శాస్త్రీయ నామాలను బోర్డుపై రాయించి సంబంధిత ప్రతి చెట్టుకు వేలాడదీయడం జరిగిందన్నారు. విభిన్న అకారాలలో ఉన్న పత్రాలను సేకరించి వాటికి రంగులు పూసి విద్యార్థులతో ప్రదర్శన చేయించడం జరిగిందన్నారు.

## తహసీల్దార్ ఉమారాణి కి సన్మానం.



దువ్వూరు తెలంగాణ సాహితి జులై 27. గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కడపజిల్లా దువ్వూరు మండల తహసీల్దార్ గా బదిలీపై వచ్చిన ఉమారాణి నంద్యాల జిల్లాకు బదిలీపై వెళుతున్న సందర్భంగా, దువ్వూరు తహసిల్దార్ కార్యాలయం లో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించిన దువ్వూరు మండల రెవెన్యూ సిబ్బంది.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ ఆలీఖాన్, ఆర్ఐ జాన్సన్,వీఆర్వో రమణారెడ్డి, చాందిని దువ్వూరు మండల రెవెన్యూ సిబ్బంది ముఖ్య అతిథులుగా బి మఠం తహసీల్దార్ శ్రీనివాసులు, తిరుపతి జిల్లా సత్యవేదు తహసీల్దార్ రామాంజనేయులు పాల్గొన్నారు




## బదిలీ,పదోన్నతి పై వెళుతున్న ఉపాధ్యాయులను సన్మానించిన మాచారం హరికృష్ణ గౌడ్

### మీరు వెళ్లొద్దు అంటూ ఏడుస్తున్న విద్యార్థులు







షాద్ నగర్ /తెలంగాణ సాహితి /జులై 27 రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలంలో ని బూర్గుల ప్రాథమిక పాఠశాల నుండి పదోన్నతి మరియు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. పదోన్నతిలో వెళ్లినటువంటి మాధవి లత, జానకి, సంధ్యారాణి మరియు బదిలీపై వెళ్లినటువంటి శారద టీచర్లను బూర్గుల గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించరు . ఈ సందర్భంగా విద్యార్థులు భావోద్వేగాలతో ఉపాధ్యాయుల సేవలను స్మరించుకున్నారు. ఉపాధ్యాయుల సేవలు మరువలే మని మా విద్యార్థులకు చక్కటి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు లేకపోవడం బాధాకరమని మాజీ ఎంపీటీసీ సభ్యులు హరికృష్ణ,మాజీ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ తిరుపతయ్య పేర్కొన్నారు. తనతో పాటు ఆరు సంవత్సరాలుగా విధులునిర్వహించి నేడు పదోన్నతి మరియు బదిలీలో వెళ్లినటువంటి ఉపాధ్యాయులు మంచి సేవలందించారని విద్యార్థుల అభివృద్ధికి సర్వశక్తుల కృషి చేశారని వారు ఎక్కడున్నా సంతోషంతో ఆయురారోగ్యాలతో ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ప్రీతి బాల తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, కౌసల్య భాగ్యలక్ష్మి,శ్రీనివాసులు ఎస్ఎంసి తిరుపతయ్య,మాచారం హరికృష్ణ గౌడ్ ,గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు.

### ఎంఈఓ రెడ్డి శేఖర్.



బి.కొత్తకోట జులై 27 తెలంగాణ సాహితి దివంగత మాజీ రాష్ట్రపతి కీర్తిశేషులు జ్ఞాన సంపన్నుడు ఏపీజే అబ్దుల్ కలాం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని ఎంఈఓ రెడ్డి శేఖర్ కొనియాడారు. శనివారం బి. కొత్తకోట మోడల్ స్కూల్లో ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి పాఠశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించి దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ అబ్దుల్ కలాం లాంటి మహోన్నత వ్యక్తి ఆశయాలకు అనుగుణంగా ఆయన అడుగుజాడల్లో నేటి విద్యార్థి లోకం నడవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కలలు కనాలని వాటిని సాకారం చేసుకోవడానికి కష్టపడి పనిచేసి జ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పాటు నైతిక విలువలు పాటించాలని అబ్దుల్ కలాం సూచించిన ఈ సూక్తిని గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ హనుమంథ్, రెడ్డి, ఉపాధ్యాయులు జహీర్,ఖాన్,నూరు అహ్మద,, నరేంద్ర,శిరీష, గాయత్రి,నక్కమహేష్,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శప్రాయం

### వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మంత్రి వర్యులు సోదరుడు తెలుగుదేశం పార్టీ, యువ నాయకులు రాహుల్ రెడ్డి



తెలంగాణ సాహితి రాయచోటి జులై 27: అన్నమయ్య జిల్లా రాయచోటి స్థానిక పెట్రోల్ బంక్ వద్ద మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గజమాలవేసి ఘన నివాళులు అర్పించిన రాయచోటి మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాహుల్ రాహుల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం గారిని మనం ఒక మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా ఆయనను ఎలా చూసినా దేశానికి గొప్పఆదర్శ నాయకుడు. 1998 భారత దేశపు అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక రాజకీయ పాత్ర పోషించారు. 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రాణాలికలు సూచించారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారత్ రత్నాతో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. అలాంటి మహనీయుడు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అతావుల్లా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో తారీకున వంద శాతం ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ

### ఒకటో తారీకు ఉదయం 6 గంటల నుంచి పంపిణీ జరగాలి ❒ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




తెలంగాణ సాహితి రాయచోటి, జూలై 27: అన్నమయ్య జిల్లాలో ఒకటో తారీఖున మందశాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలని, ఒకటో తారీకు ఉదయం 6 గంటల నుంచి పంపిణీ జరగాలని జిల్లా కలెక్టర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పి డి డిఆర్డిఏ, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, ఎంపీడీవోలు, డి ఎల్ డి ఓ లు, ఎల్డిఎం, తదితర అధికారులతో ఆగస్టు 1 జరగబోయే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో 2,22,313 మంది పింఛన్ లబ్ధిదారులకు 94 కోట్ల 34 లక్షల నగదును పంపిణీ చేయబడు తుందన్నారు. జూలై 31 వ తారీకు కల్లా నగదు మొత్తాన్ని బ్యాంకుల నుంచి విత్ డ్రా చేసుకోవాలని, గత నెలలో ఏ సిబ్బందితో అయితే పింఛన్ల పంపిణీ చేయించారో వారిని మాత్రమే ఈ నెల కూడా ఉపయోగించు కోవాలని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, తదితర అధికారులను ఆదేశించారు. వాలంటీర్లని పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉపయోగించరాదని ఈ సందర్భంగా తెలియజేశారు. గత నెలలో పింఛన్లను పొందిన లబ్ధిదారులందరికీ ఈ నెలలో కూడా పింఛను అందజేయాలని, ఏ ఒక్కరిని మినహాయించ కూడదన్నారు. అందుబాటులో లేని వారు, ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్నారు తప్ప మిగతా 99 శాతం పింఛన్ల పంపిణీ ఒకటో తారీకు నే జరగాలన్నారు. జిల్లా ఎల్డిఎం ఆంజనేయులును ఉద్దేశించి మాట్లాడుతూ.... జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకుల మేనేజర్లతో టెలి కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసుకొని ఎంపీడీవోలు మరియు ఇతర అధికారులకు జూలై 31 వ తారీకు కల్లా నగదు అందుబాటు లో ఉండేలా చూడాలన్నారు. లబ్ధిదారులకు ముందస్తు సమాచారాన్ని టామ్ టామ్ మరియు ఇతర మాధ్యమాల ద్వారా అందించి వారు ఇంటి వద్దనే ఉండేలా చూడాలన్నారు. ఒకటో తారీకు ఉదయం 6 గంటలకు పంపిణీ మొదలు పెట్టాలన్నారు. పింఛన్ల పంపిణీ జరిగేటప్పుడు ప్రజలందరూ గుమి కూడకుండా చూడాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రులు లేదా ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొనేటప్పుడు ఏ ఇంటిలో అయితే పింఛను పంపిణీ జరుగుతుందో ఆ ఇంటి వారు మాత్రమే పింఛను పొందేలా చూడాలని, టెంటు వేసి ప్రజలందరినీ గుమి కూడేల చేయకూడదన్నారు. పింఛన్ల పంపిణీ పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ను, మండల ప్రత్యేక అధికారులను, ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, పిడి డి ఆర్ డి ఏ సత్యనారాయణ, డి ఎల్ డి ఓ లక్ష్మీపతి, ఎల్ డి ఎం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ్ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు

తెలంగాణ సాహితి రాయచోటి జులై 27: శనివారం రోజు రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులో టీడీపీ కార్యాలయంలో తన అభిమాన నాయకుడు రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు సమక్షంలో శ్రావణ్ జన్మదిన వేడుకలను తన స్నేహితులతో కలిసి ప్రసాద్ బాబు చేతులమీదుగా కేక్ కట్ చేసి తినిపించి శ్రావణ్ కు ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు



# బ్లడీ ఇష్క్ ..సాగతీత సినిమా




అవికా గోర్, వర్ధన్ పూరి ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం 'బ్లడీ ఇష్క్'. ఓటీటీ 'డిస్నీహాట్‌స్టార్'లో ఈ మూవీ శుక్రవారం విడుదలైంది. థియేటర్లలో విడుదలే లక్ష్యంగా రూపొందినప్పటికీ కొన్ని సినిమాలు నేరుగా ఓటీటీలో రిలీజ్ కావడం గమనార్హం. ఆ జాబితాలోదే 'బ్లడీ ఇష్క్' చేరింది. అవికా గోర్, వర్ధన్ పూరి ప్రధాన పాత్రల్లో విక్రమ్ భట్ తెరకెక్కించిన చిత్రమిది.అనగనగా ఓ ఐలాండ్. అక్కడ ఇంద్రభవనం లాంటి ఇల్లు. ఆ ఇంట్లో రోమేశ్, నేహా దంపతులు (వర్ధన్ పూరి, అవికా గోర్) మాత్రమే ఉంటారు. భర్తతో ఉన్నప్పుడు ధైర్యంగానే ఉన్నా ఒంటరిగా ఉంటే మాత్రం నేహా భయపడిపోతుంటుంది. ఆ బంగ్లాలో ఏదో ఉందని అనుమానించే నేహాకు అందుకు తగ్గట్టే రాత్రి వేళ విచిత్రమైన శబ్దాలు వినిపిస్తుంటాయి. దీంతో, అదృశ్య శక్తి అదంతా చేస్తోందా? ఈ ఘటన వెనుక ఇంకెవరైనా ఉన్నారా? అనే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తుంది. ఇదే విషయాన్ని తన భర్తకు చెప్పగా అతడు మెల్లగా టాపిక్‌ను డైవర్ట్ చేస్తుంటాడు. రోమేశ్ అసలు విషయాన్ని దాచిపెట్టడానికి కారణమేంటి? నేహా ఊహించినట్టు అక్కడ దెయ్యం ఉందా? రోమేశ్ తండ్రి (రాహుల్ దేవ్), ఆయనకు కాబోయే రెండో భార్య (జెన్నీఫర్ పిచినటో) చావుకు కారకులెవరు? రోమేశ్ ఫ్యామిలీ గురించి పూర్తిగా తెలుసుకున్న నేహా చివరకు ఏం చేసిందనేది చిత్ర కథ. ఎడిటింగ్ టేబుల్ వద్దే సినిమా ఫలితం తెలిసిపోతుంది' అంటుంటారు సినీ పండితులు. అలా 'బ్లడీ ఇష్క్' టీమ్ జాగ్రత్తపడి స్ట్రెయిట్‌గా ఓటీటీలో రిలీజ్ చేసినట్టుంది. 'హారర్ థ్రిల్లర్' అంటూ ఈ సినిమాని ప్రచారం చేయడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అయితే, మసిపూసి మారేడుకాయ చేసినట్టుగా అక్రమ సంబంధం చుట్టూ అల్లుకున్న కథను హారర్ కోణంలో చూపించారు. పెళ్లికి ముందు తన భర్త చేసిన తప్పిదం గురించి తెలిసిన భార్య ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది క్లుప్తంగా ఈ సినిమా కథాంశం. నేపథ్య సంగీతంతో కొంతమేరకు ఉత్కంఠ క్రియేట్ చేయగలిగారు. హీరోయిన్ ప్రాణాపాయ స్థితిలో ఉండే ఎంట్రీ సీన్ ఏం జరిగిందోనన్న ఆసక్తి రేకెత్తించినా తర్వాత 'ఇందులో ఏం లేదు' అనే సంగతి ప్రేక్షకుడి అర్థమైపోతుంది. హీరోయిన్ గతమేంటో చెప్పే క్రమంలో తరచూ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్ చూపించడంతో గందరగోళం నెలకొంది. తెరపై కనిపించేది తక్కువ పాత్రలే అయినా క్లారిటీ మిస్ అయింది. ఆ ఇంట్లో ఏదో ఉందని హీరోయిన్ అనడం.. హీరో మేనేజ్ చేయడం.. అతడు చెప్పింది తప్పని తెలుసుకున్న హీరోయిన్ ఫీలవడం.. ఈ సీక్వెన్స్‌తోనే ఫస్టాఫ్ పూర్తవుతుంది. అసలే సాగదీత అనుకుంటే మధ్యలో పాటలు ఇరికించి, ప్రేక్షకుడి సహనానికి పరీక్ష పెట్టారు. ఆ క్రమంలోనే రోమేశ్ తండ్రి, ఆయనకు కాబోయే రెండో భార్య ప్రస్తావన, లవ్- లస్ట్‌కు మధ్య తేడా ఏంటో దర్శక, రచయితలు తమదైన శైలిలో వివరించే ప్రయత్నం చేశారు. ప్రస్తుతానికి హిందీ ఆడియో మాత్రమే అందుబాటులో ఉంది.హారర్ టచ్ ఉన్న కథల్లో నటించడం అవికా గోర్‌కు కొత్తేమీ కాదు. 'రాజుగారి గది 3', '1920: హారర్స్ ఆఫ్ ది హార్ట్' వంటి సినిమాలతో థ్రిల్ పంచిన ఆమె ఇందులో నేహాగా మెప్పిస్తారు. వర్ధన్ పూరి యాక్టింగ్ ఓకే. స్క్రీన్ ప్రెజెన్స్ వీరికే ఎక్కువ. హీరో తండ్రిగా రాహుల్ దేవ్ అతిథిగా మెరిశారు. జెన్నీఫర్ పిచినటో గ్లామర్ పాత్రలో కనిపిస్తారు.




# యానిమల్‌ను వీడని విమర్శలు

- క్షమించాలి...మరోమారు ఇలాంటివి చేయనన్నా
- నటుడు రణ్‌బీర్ కపూర్ స్పందన

'యానిమల్' విడుదలై చాలా రోజులైనప్పటికీ సినీ ప్రముఖులు ఇంకా విమర్శలు చేస్తున్నారు. తీవ్ర హింస, పలు సన్నివేశాల్లో స్త్రీని తక్కువగా చూపించడం ఏం బాగోలేదని ఇటీవల జావేద్ అక్తర్ మరోసారి అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తన చిత్రానికి వస్తోన్న నెగెటివిటీపై రణ్‌బీర్ కపూర్ తొలిసారి స్పందించారు. ఇది విడుదలయ్యాక.. తాను ఇలాంటి చిత్రంలో నటించడం తమకు ఏమాత్రం నచ్చలేదని పలువురు సినీ ప్రముఖులు చెప్పారన్నారు. ప్రేక్షకులకు వినోదాన్ని అందించడం కోసమే ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. కాకపోతే అది తప్పుగా అర్థమైంది. ప్రస్తుతం ఉన్న రోజుల్లో సోషల్ మీడియా నెగెటివిటీని ఎక్కువగా వ్యాప్తి చేస్తుంది. కొంతమంది వ్యక్తులు మాట్లాడుకోవడానికి ఏదో ఒక అంశం కావాలి. అందుకే వాళ్లు ఇదొక స్త్రీ ద్వేషపూరిత చిత్రమని కామెంట్స్ చేశారు. అది నిజం కాదు. అయినప్పటికీ ప్రజల్లోకి ఆ భావన వెళ్లిపోయింది. ఇది విడుదలయ్యాక చాలామందిని కలిశా. ఇందులో నటించకుండా ఉండాల్సింది. నువ్వు యాక్ట్ చేయడం మమ్మల్ని బాధించింది అని చెప్పారు. అలా చెప్పిన వారిలో చాలామంది పరిశ్రమకు చెందినవారే. 'క్షమించాలి. మరోసారి ఇలాంటి సినిమా చేయను' అని బదులిచ్చా . వారి అభిప్రాయాలతో ఏకీభవించను. ప్రస్తుతం గొడవలు పెట్టుకునే దశలో లేను. నా వర్క్ నచ్చలేదని చెబితే.. తదుపరి చిత్రానికి కష్టపడి వర్క్ చేస్తా అని చెబుతా అని రణ్‌బీర్ తెలిపారు. ఇప్పటివరకూ రొమాంటిక్, ప్రేమకథా చిత్రాల్లో నటించా. గుడ్‌బాయ్ రోల్స్ పోషించా. ఈ కథ విన్నప్పుడు భయపడ్డా. బోల్డ్, అడల్ట్ కంటెంట్ ఎక్కువగా ఉందనిపించింది. ప్రేక్షకులు అంగీకరిస్తారా? లేదా? అని టెన్షన్‌కు గురయ్యా. ఇది విడుదలయ్యాక బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టడమే కాకుండా.. విశేష అభిమానాన్ని సొంతం చేసుకున్నానని తెలిపారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. రష్మిక కథానాయిక. త్రిప్తి డిమ్రి కీలక పాత్ర పోషించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక – నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు సీక్వెల్‌గా 'యానిమల్ పార్క్' రానుంది.

# యానిమల్‌తో ఎంతో నేర్చుకున్నా: తృప్తి దిమ్రి



యానిమల్'తో సూపర్ సక్సెస్ సొంతం చేసుకున్న నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె 'యానిమల్ పార్క్' గురించి స్పందించారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా నటించిన యాక్షన్ డ్రామా 'యానిమల్' ఇందులో జోయాగా కనిపించి యువత మనసు దోచేశారు నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొని.. 'యానిమల్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమా తన కెరీర్‌కు ఏవిధంగా ఉపయోగపడిందనేది చెప్పారు. 'యానిమల్ పార్క్' గురించీ మాట్లాడారు. యానిమల్' నా కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. దాని తర్వాత నాకు అభిమానులు ఎక్కువయ్యారు. నా గత చిత్రాలను చూస్తున్నారు. అందులో భాగమైనందుకు ఆనందంగా ఉన్నా. ఎంతోమంది గొప్ప నటీనటులతో వర్క్ చేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నా. మా చిత్రానికి తీవ్ర విమర్శలు వచ్చినమాట వాస్తవమే. సినీరంగంలో ఇలాంటివి సాధారణమేనని నా భావన. ప్రతిఒక్కరూ ఏదోఒక సమయంలో ఇలాంటివి ఎదుర్కొంటూనే ఉంటారు అని తెలిపారు. నిజం చెప్పాలంటే.. సినీప్రియుల మాదిరిగానే నాక్కూడా 'యానిమల్ పార్క్' ఎప్పుడు మొదలవుతుందో తెలియదు. ఆ సినిమా కథ ఏమిటి? షూటింగ్ ఎప్పటినుంచి ప్రారంభిస్తారు? అనే విషయాలపై ఏమాత్రం అవగాహన లేదని చెప్పారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక – నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు కొనసాగింపుగా 'యానిమల్ పార్క్' రానుంది. 'యానిమల్ పార్క్' చిత్రీకరణను 2026లో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాం. మొదటిభాగం కన్నా మరింత భారీగా.. హింసాత్మకంగా.. ప్రేక్షకుల ఊహాలకు అందని యాక్షన్ సన్నివేశాలతో దీన్ని తీర్చిదిద్దుతున్నా' అని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సందీప్‌రెడ్డి వంగా తెలిపారు.

# ఇంటిమేట్ సీన్స్‌లో యాక్ట్ చేయడంలో భయపడ్డా

## గెహ్రాయాన్ హీరో సిద్ధాంత్ వివరణ



దీపికా పదుకొణె, అనన్యా పాండే, సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'గెహ్రాయాన్' 2022లో అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఇది విడుదలై విశేష ఆదరణ సొంతం చేసుకుంది. దీపికాపదుకొణెతో ఇంటిమేట్ సీన్స్‌లో యాక్ట్ చేయడంపై నటుడు సిద్ధాంత్ తాజాగా స్పందించారు. ఆ సమయంలో తాను భయాందోళనకు గురైనట్లు చెప్పారు. ఆ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నప్పుడు ఒత్తిడికి గురయ్యా. కంగారుపడ్డా. నిర్మాత కరణ్ జోహార్, మా నాన్న నా పరిస్థితిని అర్థం చేసుకున్నారు. ఆరోజు మా నాన్న చెప్పిన మాటలు నాకింకా గుర్తున్నాయి. గొప్ప దర్శకుడు, పేరుపొందిన నిర్మాణసంస్థ, స్టార్ క్యాస్ట్.. భారతదేశంలో ఉన్న చాలామంది యువ నటులు ఇలాంటి అవకాశం కోసమే ఎదురుచూస్తుంటారు. అవకాశం వచ్చినప్పుడు ఇలాంటి విషయాలను వాళ్లు ఎక్కువగా ఆలోచించరు. నువ్వు ఇంకా ఏం ఆలోచిస్తున్నావు? ఇది నీ వృత్తిలో భాగమే. ఎక్కువగా ఆలోచించి చింతించకు అన్నారు. కరణ్ సైతం ఇదేవిధంగా ధైర్యం చెప్పారు. వాళ్ల మాటలతో ఆయా సన్నివేశాల్లో యాక్ట్ చేశా. సినిమా విడుదలయ్యాక తల్లిదండ్రులతో కలిసి థియేటర్‌కు వెళ్లా. ఇంట్లో వాళ్లకు దూరంగా ఓమూల నిల్చొని సినిమా చూశా' అని చెప్పారు. రణ్‌వీర్‌సింగ్‌తో వివాహమైన అనంతరం ఆమె నటించిన పూర్తిస్థాయి రొమాంటిక్ కథా చిత్రం 'గెహ్రాయాన్'. షకున్ బత్రా దర్శకత్వం వహించారు. పెళ్లయిన తర్వాత ఇలాంటి చిత్రంలో నటించడంపై దీపిక విమర్శలు ఎదుర్కొన్నారు.

# అక్టోబర్ 4న జపాన్‌లో హను-మాన్ విడుదల



తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హనుమాన్' సినిమా జపాన్‌లో రిలీజ్‌కు సిద్ధమైంది. అక్టోబర్ 4న అక్కడి ఈ చిత్రం అలరించనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మతాజాగా ట్వీట్ చేశారు. 'విడుదలైన అన్నిచోట్ల సెన్సేషన్ క్రియేట్ చేసిన 'హనుమాన్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకుల ముందుకు రానుంది. అక్కడి వారికి వినోదాన్ని పంచనుంది. అక్టోబర్ 4న జపనీస్ సబ్‌టైటిల్ వెర్షన్ విడుదల కానుందని పేర్కొన్నారు. దీనికి హ్యాష్‌ట్యాగ్ జత చేశారు. సూపర్ హీరో కథకు ఇతిహాసాన్ని జోడించి తీసిన ఈ చిత్రంలో తేజ సజ్జా హీరోగా నటించగా.. అమృతా అయ్యర్ కథానాయికగా నటించారు. వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్, గెటప్ శ్రీను, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించారు. రూ.40 కోట్ల వ్యయంతో తెరకెక్కిన ఈ చిత్రం సుమారు రూ.300 కోట్లకు పైగా వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి 'జై హనుమాన్' రానుందని చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. 'శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేమిటి?' అనే ప్రశ్నకు సమాధానంగా 'జై హనుమాన్' రూపుదిద్దుకోనుంది. 2025లో ఈ సినిమా విడుదల కానుంది. జనవరి నెలలోనే ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. 'హను-మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉంటుంది. సీక్వెల్‌లో తేజ సజ్జా హీరో కాదు. హనుమంతు పాత్రలో కనిపిస్తాడు. హీరో ఆంజనేయ స్వామి. ఆ పాత్రను స్టార్ హీరో చేస్తారు అని ప్రశాంత్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

# బోనాల కానుకగా నేడు మిస్టర్ బచ్చన్ టీజర్ విడుదల




మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి షో రీల్‌తో పాటు పాటలు విడుదల చేయగా ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదలకు ఇంకా 18 రోజులే ఉండడంతో ప్రమోషన్స్ వేగం పెంచింది. ఇందులో భాగంగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ మూవీ టీజర్‌ను బోనాల పండుగ కానుకగా ఆదివారం విడుదల చేయనున్నట్లు తెలిపింది. మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రంలో రవితేజ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు

Edited. Printed. Published & Owned By M.Manohargoud. Printed at Mythri Printing Press Beside DCC Bank Telangana Chowrastha. Mahabubnagar. Telangana, and Published at H.No.LIG14 indastriyal Quarters. Mettugada. Mahabubnagar. Telangana. Editor, M. MANOHARGOUD.RNI No. TELTEL/2015/64477.Cell; 9912461515,8247569876. Email; telanganasahithi@gmail.com